# సీతారాంపురం స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది**



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 1:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల మున్సిపాలిటీ కేంద్రంలో భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రం పూలను పూజించే గొప్ప సంస్కృతిని కలిగి ఉన్నదని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలను తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు.ప్రకృతిని ,సంస్కృతి సంప్రదాయాలను పూజించే రాష్ట్రం తెలంగాణది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్ వెంకటేశ్వరరావు,సందీప్ కవితఆదిలక్ష్మి విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

# కెంచ మొగిలి కుటుంబాన్ని పరామర్శించిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 1:** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన కేంచ మొగిలి గారి సతీమణి కేంచ రాజమణి గారు ఇటీవలే మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి చిత్రపటం వద్ద పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు వద్దిరాజు కిషన్ దస్రు నాయక్ బండారు వెంకన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదురాల వసంతరావు జిల్లా నాయకులు బండారు దయాకర్ సురేందర్ ధమర కొండ ప్రవీణ్ బనిశెట్టి వెంకటేష్ లు పాల్గొన్నారు.

# పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలి

**- మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**





**తొలి అక్షరం/మిర్యాలగూడ, అక్టోబర్ 1:** మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రల్లో వైద్యం కోసం వచ్చే పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి హాస్పటల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్కల జనాభా రోజు రోజుకు పెరుగుతూ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరు గుతున్నటువంటి పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా నర్సుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా పో స్టులు వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వీరారం పాఠశాలకు భారీ విరాళం ఇచ్చిన దాత నరేందర్ రెడ్డి

**- కుర్చీలు బల్లాలు టేబుళ్లు కూడా స్కూల్‌కి అందజేత**



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 1:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన రిటైర్ డాక్టర్ కె నరేందర్ రెడ్డి పాఠశాలకు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు వీరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.లక్ష్మీ నిర్మల తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పాఠశాల ఎదుర్కొంటున్న కరెంటు సమస్యకు దీనితో శాశ్వత పరిష్కారం సాధ్యమైంది. పాఠశాల తరగతి గదులకు అవసరమైనటువంటి టేబుల్స్,కుర్చీలు ఆఫీసుకు అవసరమైనటువంటి బల్లాలు కూడా అందించారు. డాక్టర్ నరేందర్ రెడ్డి డిఆర్డిఓ లో కూడా డాక్టర్ గా సేవలందించారు. గతంలో ఇదే పాఠశాలకు ఎకరం తొమ్మిది గుంటల స్థలాన్నిదానం చేశారు. ఈ గ్రామంలో చదువుకున్న తను ఊరికి ఏదైనా చేయాలని తాపత్రయంతో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ మధు,రెడ్డి,జానకి రవి,వెంకట్,అనిల్,మధు పాల్గొన్నారు.

# కేరళ మోడల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**- పూలను పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుంది**

**- గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కాలు నాయక్**



**తొలిఅక్షరం/మరిపెడ, అక్టోబర్ 1:** పూలను పూజించే అరుదైన సంస్కృతి కేవలం తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందని మరిపెడ పట్టణ కేంద్రంలోని గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కాలు నాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే సంస్కృతి ఉందన్నారు.ప్రపంచ దేశాల్లో ఎక్కడ లేని బతుకు ఆట కేవలం తెలంగాణ రాష్ట్రానికి తలమానికమన్నారు.గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో విద్యతో పాటు సాంస్కృతిక రంగాల్లో రాణించే విధంగా టీచర్లు విద్యార్థులు ఎంతో ప్రోత్సహిస్తారని,ముందస్తు బతుకమ్మ వేడుకలతో స్కూల్ ఆవరణం సందడిగా మారిందని,విద్యార్థినుల ఆటపాటలతో విద్యాసంస్థ కోలాహలంగా మారాయన్నారు.కరస్పాండెంట్ కాలు నాయక్, డైరెక్టర్ అఫ్జల్, ప్రిన్సిపాల్ బెన్ని థామస్, ప్రధానోపాధ్యాయురాలు అనిలా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బిజు, టీచర్స్ సురేష్,షణ్ముఖ,మోమిన్,మూర్తి, ఉమా,స్వప్న,రమ్య పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 01:** బతుకమ్మ సంబరాలు పెద్దనాగారం ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా బతుకమ్మ సంబరాలుపాఠశాలలో నేడు బతుకమ్మ వేడుకలు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. సికిందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయిని ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. విద్యార్థులు, మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి, ఆనందోత్సాల నడుమ గ్రామస్తుల సమక్షంలో దగ్గర్లోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ కార్యదర్శి బి.లచ్చు, ఉపాధ్యాయులు నగేష్, నామ, రాజు, బాల వేణు, మహేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.పాఠశాలలో నేడు బతుకమ్మ వేడుకలు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. సికిందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయిని ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. విద్యార్థులు, మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి, ఆనందోత్సాల నడుమ గ్రామస్తుల సమక్షంలో దగ్గర్లోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ కార్యదర్శి బి.లచ్చు, ఉపాధ్యాయులు నగేష్, నామ, రాజు, బాల వేణు, మహేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.పాఠశాలలో నేడు బతుకమ్మ వేడుకలు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. సికిందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయిని ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. విద్యార్థులు, మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి, ఆనందోత్సాల నడుమ గ్రామస్తుల సమక్షంలో దగ్గర్లోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ కార్యదర్శి బి.లచ్చు, ఉపాధ్యాయులు నగేష్, నామ, రాజు, బాల వేణు, మహేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై నిషేధం

**- వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా**



**తొలి అక్షరం/వరంగల్,అక్టోబర్ 01:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.డీజేల నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా ప్రజలు, ముఖ్యం గా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణం తో ఇకపై వరంగల్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డి. జే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందన్నారు పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బిజెపి మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం..

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 1:** సోమవారం రోజునకేసముద్రం మండలం కలువల గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ సుంకరి వెంకన్న అధ్యక్షతన జరిగిన శాఖ మహాసభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాల వల్ల ప్రజల్లో గందరగోళ పరిస్థితులు ప్రజల్లో పెరిగిపోతున్నాయని బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో పేదరికం ,నిరుద్యోగం పెరిగిపోతుంటే మోడీ మాత్రం మతోన్మాద జపం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దేశంలో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి పది మాసాలు అయినా ధరలు తగ్గించకపోగా.. నిత్యవసర ధరలు పెంచి దేశంలోని పేద ,మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపుతున్నారని అన్నారు. దేశంలో మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న అగైత్యాలను ,అత్యాచారాలను అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళల పై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు . కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,పెంచిన నిత్యవసరుల వస్తువులపై ధరలు తగ్గించాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు.. శాఖ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిపిఎం పార్టీ కలువల గ్రామ శాఖ కార్యదర్శిగా తాడబోయిన లింగమ్మను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కలల గ్రామ శాఖ కార్యదర్శి తాడపైన లింగమ్మ మాట్లాడుతూ శాఖ కార్యదర్శిగా నన్ను ఎంపిక చేసిన గ్రామ కమిటీకి జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోవు రోజులలో గ్రామంలో ప్రజా సమస్యలపై ముందుండి పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవనం మండల పార్టీ నిర్మాణ బాధ్యులు గునిగంటి రాజన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు ,సిపిఎం పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి మోడె0 వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, మండల కమిటీ సభ్యులు తాడబోయిన శ్రీశైలం అల్లుగొండ సావిత్ర ,కవాటి నరసయ్య, చాగంటి కిషన్, మరియు శాఖ సభ్యులు పోతనబోయిన ఉప్పలయ్య కొడకండ్ల సత్తిరెడ్డి మల్లెపాక యాకయ్య మరియు వివిధ రంగాల కార్మికులు చెక్కల కటయ్య ,ముప్పరవి ,లింగాల వెంకన్న, భాషలు పాల్గొన్నారు.

# వరదలు వచ్చి ఆర్థికంగా చితికిపోయిన సీతారాం తండా వాసులు

**- అండగా మేమున్నాం చేయూతనిచ్చిన సెయింట్ అగస్టీన్స్ పాఠశాల యాజమాన్యం**



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 1:** గత నెల సెప్టెంబర్ 1న సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన మరిపెడ మండలం సీతారాం తండా వాసులకు మంగళవారం మరిపెడ సెయింట్ అగస్టీన్స్ పాఠశాల యాజమాన్యం చేయూతనం దించింది. ఆకేరు వాగు శివారులో ఉన్న సీతారామ తండాను వరద నీరు చుట్టేసింది. దీంతో తండావాసులు ఇంటి పరిసరాలను వదిలి గుట్టల పైకి తరలి వెళ్లారు. వరద నీరు ఇంట్లోకి ప్రవేశించి ఇంటిలో ఉన్న సరుకులు తడిసి ముద్దయ్యాయి. విషయం తెలుసుకున్న సెయింట్ అగస్టిన్ పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ సిస్టర్ దీన కరస్పాండెంట్ సిస్టర్ షీనాటోమ్ వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్రాన్సీ లు స్పందించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు , ఉపాధ్యాయుల నుంచి విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలతో పలు రకాల నిత్యవసర సరుకులను కొనుగోలు చేశారు. సీతారాం తండాలో వరద తాకిడికి గురైన కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సంచులలో నిత్యవసర సరుకులను పోగుచేసి బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా తండావాసులు పాఠశాల యాజమాన్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్లు జ్యోతిస్ ట్విన్సీ ఆగ్నస్ ఉపాధ్యాయుడు వి.శేఖర్ ఉపాధ్యాయినులు విజయ అశోక కుమారి పాఠశాల విద్యార్థి నాయకులు ఎల్ చరణ్ శ్రీజ ఇందు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిమార్గమే.. గాంధేయవాదం..

**- నేడు గాంధీ జయంతి**

**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 01:** భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మోహందాస్ కరంచంద్ గాంధీ పాటించిన ఆయుధం ఒక్కటే అదే శాంతి అహింస ఈమార్గాన్నే ఎంచుకొని బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్ర్యం వచ్చిందనేది నగ్నసత్యం,స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాటం చేసిన మొదటి వ్యక్తుల్లో గాంధీ ఒక్కరు,నేడు గాంధీ జయంతి సందర్భంగా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన కవి రచయిత బొమ్మిడి వినోద రెడ్డి తన కలం నుండి జాలువారిన ప్రత్యేక కవిత, గాందేయవాదంస్వాతంత్ర్య వేదంగాంధీ వాదంసత్య శాంతి ధర్మ న్యాయమేఅంటరానితనం లేనిదేఅబద్ధాలు ఆడనిదేకులమత బేధాలు లేనిదేగాంధీ వాదం..ఆగద్వేషాలు లేనిదేజంతు బలులు లేనిదేమాంసాహారం మానాలనేదేశాఖాహార భోజనాలదేబ్రహ్మచర్య పాటించాలనేదేగాంధీ వాదం..దండిగా దండి సత్యాగ్రహమేబువ్వెత్తుగా ఉప్పు సత్యాగ్రహమేశాంతియుతంగా పోరాడడమేగాంధీ వాదం.. మితవాదం లేనిదేతుపాకి తూటా గుండు లేనిదేకత్తి లేని పోరాటమేహింసకు తావు లేనిదేస్వాతంత్ర ఉద్యమం చేపట్టాలన్నదే గాంధీ వాదం..మన దేశ వార్తాపత్రికలనుమన దేశ వస్తువులను మనమేతయారు చేసుకోవాలన్నదే గాంధీ వాదం.. హరిజనవాడలో అందరితో కలిసి మెలిసిఆరోగ్య సూత్రాలనుఅందరికీ అందించాలన్నదేశాంతి మార్గంలో భారత ప్రజలందరినిఒకే తాటిపై నడపాలన్నదే గాంధీ వాదం..





